# యేసు డెబ్బై మంది సువార్తికులను ఇద్దరిద్దరిగా పంపించాడు

## ఇతర ప్రాంతాలకు వెళ్ళి శిష్యులను తయారు చేయడంలోని ప్రాముఖ్యతను పిల్లలకు బోధించండి.



**ప్రార్థన :** "దేవా యేసు తమ పాపాలను క్షమించి, తమ జీవితాల్లోకి సంతోషాన్ని తేగలడని ఇంకా తెలియని ప్రజలు నివసించే ప్రదేశాలకు సువార్తను తీసుకొని వెళ్ళడానికి మాకు సహాయం చేయండి"

పిల్లల వయసులకు మరియు అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

**లూకా 10:1–20** చదివి యేసు తన శిష్యులలో 72 మందిని దేవుని రాజ్యం ప్రకటించడానికి ఏ విధంగా పంపించాడో వివరించండి. తన సేవను కొనసాగించడానికి శిష్యులకు చిన్న చిన్న గుంపులలో యేసు ఏ విధంగా శిక్షణనిచ్చిడో తద్వారా సువార్త ఈ లోకంలోని దేశాలన్నింటికి ఎలా చేరుతుందో వివరించండి.

**ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి గానీ లేదా టీచర్‌గానీ యూదా 10:1–20లోని వాక్యాన్ని వివరించండి లేదా చదివి వినిపించండి.**

తర్వాత ఈ క్రింది **ప్రశ్నలడగండి** *(ప్రతి ప్రశ్న తర్వాత జవాబు సూచించబడింది)*

- ప్రతి గుంపులో ఎంత మంది సేవకులు వెళ్ళారు? *(1వ వచనం ఆయన వారిని ఇద్దరిద్దరి చొప్పున పంపాడు)*
- వారు మొదటి దేని కొరకు ప్రార్థించారు? *(2వ వచనం)*
- వారు నమ్రతగా తగ్గింపుతో కూడిన హృదయంతో వెళ్ళారా లేక పోరాడే ఆత్మతో వెళ్ళారా? *(3వ వచనం)*
- వారు తమ వెంట ఏమేమి తీసికొని వెళ్ళారు? *(4వ వచనం తమ అవసరాల కొరకు వస్తు సామాగ్రిపై కాకుండా దేవుని మీద ఆధారపడుతూ సాధ్యమైనంత తక్కువ సామాను తీసుకొని వెళ్ళాలని ఆయన కోరాడు.)*
- వారు దారిలో ఎక్కడైనా ఆగి తమ బంధువులను మరియు స్నేహితులను కలుసుకొన్నారా? *(4 వచనం)*
- వారిని సమాధానంగా, ప్రేమపూర్వకంగా ఆహ్వానించిన వ్యక్తి ఇంట్లోనే ఉండడం కొనసాగించారా? *(5–8 వచనాలు)*
- వారు ప్రజలను దర్శిస్తున్నప్పుడు ఏ రెండు ముఖ్యమైన పనులు చేశారు? *(9 వచనం)*
- ప్రజలు సువార్తను తిరస్కరించిన చోట ఏం చేయమని యేసు చెప్పాడు? *(10–11 వచనాలు)*
- శిష్యులు క్రీస్తుకు లోబడినప్పుడు సాతాను శక్తికి ఏం జరిగింది? *(18వ వచనం)*
- అపవిత్రాత్మలను బంధించడంకన్నా ఏం ముఖ్యమని యేసు చెప్పాడు? *(20వ వచనం)*

డెబ్భై మంది సువార్తికులను గూర్చిన కథను **నాటికగా ప్రదర్శించండి**. ఆరాధనను నడిపించే ముఖ్యనాయకున్ని సంప్రదించి పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.

- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు **యేసు**, **శత్రువు** మరియు కథకుని పాత్రలు ధరించాలి. ఎవరైనా పెద్దవారు శత్రువు పాత్ర ధరించడం మంచిది.
- చిన్న పిల్లలు సువార్తికులు మరియు ప్రజల పాత్ర ధరించాలి.

**కథకుడు :** లూకా 10:1–16 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. తర్వాత "సేవకులను పంపించమని శిష్యులు దేవున్ని ప్రార్థించిన తర్వాత యేసు వారితో ఏమన్నాడో వినండి" అనాలి.

**యేసు :** మీరు ఇద్దరిద్దరు వెళ్ళండి! కాని జాగ్రత్త! తోడేళ్ళ మధ్యకు గొఱ్ఱెలు వెళ్ళినట్టుగా వెళ్తున్నారు. సువార్త ప్రకటించండి. రోగులను స్వస్థపర్చండి. ప్రతి పట్టణంలోనూ నేను త్వరగా రాబోతున్నానని చెప్పండి. దేవుని రాజ్యం చాలా సమీపంలో ఉంది.

**శిష్యులు :** మేము మావెంట ఏం తీసుకెళ్ళాలి?

**యేసు :** సాధ్యమైనంత తక్కువ వస్తువులు తీసుకుని పొండి. త్వరగా బయలు దేరండి. దారిలో ఎవరినీ దర్శించడానికి ఆగొద్దు. ఇది అత్యవసరమైన సందేశం!

**శిష్యులు :** మేమెక్కడ బసచేయాలి?

**యేసు :** ఒక మంచి వ్యక్తిని కనుక్కొని ఆ నగరంలో ఉన్నన్ని రోజులు అతని ఇంట్లోనే బసచేయండి. అతని ఇంట్లోనే భోజనం చేయండి.

**శిష్యులు :** ఒక వేళ ప్రజలు మేము చెప్పేది తిరస్కరిస్తే ఏం చేయాలి?

**యేసు :** ఒక వేళ మీరు సందేశాన్ని స్పష్టంగా చెప్పిన తర్వాత కూడా వారు తిరస్కరిస్తే మీరు మరొక ప్రదేశానికి వెళ్ళండి.

**శిష్యులు :** ఇద్దరిద్దరుగా నడుస్తూ ఇలా చెప్పండి. "సువార్తను వినండి అది మా జీవితాలనే మార్చేసింది" "యేసు నామంలో స్వస్థత పొందండి"

"మన ప్రభువైన యేసు నామంలో దేవుడిచ్చే క్షమాపణను స్వీకరించండి"

**శత్రువు :** "నా పేరు శత్రువు! నేను మానవులందరినీ ద్వేషిస్తాను అంటూ శిష్యుల వెంట నడుస్తూ ఇలా అనాలి. "ఇద్దరేసి చొప్పున వెళ్ళకండి. ఒకే చోట పెద్దపెద్ద గుంపులుగా ఉండండి అదే మీకు క్షేమం.

మీతో రకరకాల సామాగ్రి తీసకొని వెళ్ళండి అప్పుడు ప్రజలు మీవైపు ఆకర్షించబడతారు.

"మీతోపాటు చాలా ఆహార పదార్థాలు తీసుకొని వెళ్ళండి."

"దారిలో మీ బంధువులను, స్నేహితులను దర్శిస్తూ వెళ్ళండి"

"ఒకటే ఇంట్లో బసచేయకండి. ఎవరి దగ్గర మంచి ఆహారం దొరుకుతుందో చూడండి"

"ఒకవేళ వారు మీ సందేశాన్ని తిరస్కరిస్తే అక్కడి నుండి వెళ్ళపోవద్దు వారికి పదేపదే చెప్తూ ఒత్తిడి చేయాలి.

"ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క సారైనా సువార్త వినకముందు మిగిలిన వారెవరూ రెండోసారి సువార్త విననవసరంలేదు"

కాబట్టి నగరంలో ప్రతి ఇంటి గడపలో ఒక కరపత్రం ఉంచండి చాలు!"

**శిష్యులు :** శత్రువు ఆ విధంగా మాట్లాడుతుంటే, యేసు చెప్పిన ఆజ్ఞలను వివరించండి.

**కథకుడు :** లూకా 10:17–23 నుండి కథలోని రెండవ భాగం చెప్పండి. తర్వాత "తిరిగి వచ్చిన శిష్యులు యేసు ప్రభువుతో ఏమంటున్నారో వినండి " అనాలి.

**శిష్యులు :** "ప్రభువైన యేసూ! మాకు చాలా సంతోషంగా ఉంది. నీపేరు చాలా శక్తివంతమైంది. ప్రజలను స్వస్థపర్చడానికి నీ అధికారాన్ని మేము ఉపయోగించాం. నీశక్తిని మాకనుగ్రహించినందుకు వందనాలు మేం దయ్యాలను కూడ బంధించాం".

**యేసు :** "మీరు శక్తిగల వారైనందుకు కాదుగాని మీ పేరు పరలోకంలో వ్రాయబడినందుకు సంతోషించండి" అన్న తర్వాత ఇలా ప్రార్థించాలి. "తండ్రీ చిన్న బిడ్డలంత బలహీనులైన వ్యక్తుల ద్వారా నీ కార్యం జరిగించినందుకు వందనాలు. నీవు చెప్పినట్టుగా నేనునా శక్తిని మరియు సత్యాన్ని వారికి అందించాను".

**కథకుడు :** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే మొదటి పేజీలోని ప్రశ్నలను కూడ వారు పెద్దలను అడగవచ్చు.

ఇద్దరు మనుషులు రోడ్డుమీద నడచి వెళ్తున్న పటాన్ని పిల్లలు గీయాలి. పిల్లలు తమ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, ఇతర ప్రదేశాలలోని ప్రజలవద్దకు మనం సువార్తనెలా తీసుకొని వెళ్తామో అవి వివరిస్తున్నాయని చెప్పాలి.

**చర్చ :** యేసుకు లోబడే విధానాన్ని మనమే విధంగా బోధించాలో చర్చించండి. పిల్లలు ఉదాహరణలు చెప్పాలి.

**కవిత :** యెషయా 52:7–8 వచనాలను ఇద్దరు పిల్లలు కంఠతా చెప్పాలి. లేదా నలుగురు పిల్లలు యెషయా 52:7–10 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం కంఠతా చెప్పాలి.

లూకా 10:2లో యేసు చెప్పిన మాటలను ఉపయోగిస్తూ పెద్దపిల్లలు ఒక కవితను లేదా పాటను వ్రాయాలి లేదా లూకా 10లోని ఏ వచనాన్నైనా ఆధారం చేసుకొని వ్రాయవచ్చు.

**కంఠత వాక్యం :** మార్కు 1:15

**ప్రార్థన :** "తండ్రీ! యేసును గూర్చిన సువార్తను ఇతరులకు అందించడానికి మాకు సహాయం చేయి. ఇహలోకపు విషయాలతో మా దృష్టి చెదిరిపోకుండా కాపాడు. యేసు శిష్యుల మాదిరిని అనుసరించడానికి మరియు వారివలె నీ నామానికి మహిమతేవడానికి సహాయం చేయి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net